16

# (అస్పష్టమయిన) ఎరుకబడని కాలము

## యొర్దానుకు తిరిగి వచ్చినది మొదలు గలిలయకు తిరిగి వచ్చేవరకు (యోహాను 1:29-4:54)

**ఆ కాలం యొక్క గుణగణాలు.** – ఇది తొమ్మిది లేక పది మాసాలను కవర్ చేస్తుంది – శీతాకాలపు చివరి భాగంనుండి తిరిగి శీతాకాలపు ఆరంభంవరకు. దీనికి సంబంధించి నమోదు చేయబడినవి తక్కువగాను ముక్కలుగాను ఉన్నాయి. ఈ కారణాన్ని బట్టి, ప్రభువైన యేసు నెమ్మదిగా బహిరంగానికి వచ్చిన వాస్తవాన్నిబట్టి, యిది అస్పష్టమయిన కాలమని పిలువబడుతుంది. ఇది ఎక్కువగా యూదయలో గడిచిపోతుంది. దాన్ని గూర్చి మనం తెలిసికోగలిగిన ఆ కొద్ది సమాచారానికి మనం యోహానుకు రుణపడియున్నాం. అది అద్భుతాల కంటే ఉపదేశాలనిచ్చిన వత్సరమని చెప్పవచ్చు, పైగా బహిరంగంలో ఉపదేశించిన దానికంటే, ఒంటరిగా, వ్యక్తిగతంగా అది జరిగిపోయింది. యోహాను పరిచర్య కొనసాగించబడింది, ప్రభువు పని బలంగా ఎదుగుతున్న దానితో అది తగ్గుముఖం పట్టిందనుకో (యోహాను 4:1–3). ఆరంభ దినాలు గలిలయలో గతించిపోయాయి; ఈ కాలంలోని ఎక్కువ భాగం యూదయలో గతించిపోయింది.

### I. ఆరంభ గలిలయ పరిచర్య.

**1. తొలి శిష్యులు.** – శోధన తరువాత ప్రభువు యూగారంభపు పరిచర్యలో ప్రవేశించడానికి యొర్దానుకు తిరిగి వచ్చారు. అక్కడ ఆయన దేవుని గొర్రెపిల్లగా స్నానికునిచేత సూచింపబడ్డారు. పాక్షికంగా యోహాను యిచ్చిన సాక్ష్యంవలనను, సంపూర్ణంగా ప్రభువు సొంత ఉపదేశం, వ్యక్తిత్వంవలనను యౌవనులైన అయిదుగురు యోహాను శిష్యులు ఆయన శిష్యులుగా ఆకర్షింపబడ్డారు. యోహాను శిష్యులందరు సమూహంగా ప్రభువు వద్దకు రాలేదుగాని; ఈ కాలమంతటిలో ప్రభువైన యేసు హెచ్చుతూ, యోహాను తగ్గుతూ వచ్చారు; ఆయనకు ముందుగా పంపబడిన ఆ గొప్ప వ్యక్తి కూడా అలాగే కావాలని కోరుకున్నాడు (యోహాను 3:25–30). ఈ అయిదుగురు శిష్యుల పేర్లు మాత్రం మరువకూడదు. వారు: యోహాను, ఆంద్రెయ, పేతురు, ఫిలిప్పు, నతనియేలు అనువారు.

**2. తొలి సూచక క్రియ.** – తాను క్రొత్తగా కనుగొన్న శిష్యులతోపాటు వెంటనే దిగువ యొర్దానును విడిచిపెట్టి గలిలయ అనే తన సొంత ప్రాంతంలోనికి చిన్న ప్రయాణాన్ని

ప్రభువు సాగించారు. నజరేతుకు సమీపంలో కానాలోని పెండ్లికి వెళ్ళిందే ఆ సందర్భం. అక్కడ ఆయన తన తల్లిని కలిసికొని, అద్భుతములు అని మనం పిలిచేవాటిలో తొలి అద్భుతాన్ని జరిపించారు. అతి ఎక్కువ ఖర్చుతో జరిగే ఆతిథ్యం తూర్పు దేశీయుల సద్గుణమైయుంది. ఆ ఉత్సాహకరమైన పరిస్థితికి నీడ కమ్మకుండునట్లుగా ప్రభువు అక్కడ నీళ్లను ద్రాక్షారసంగా మార్చారు.

"స్పృహకు వచ్చిన నీరు తన ప్రభువుని చూచి సిగ్గుపడింది."

ఒక అద్భుతమంటే అద్భుతమే. దాన్ని వేదాంతంగా మార్చడం అనవసరం. ప్రకృతి సాధారణమైన పద్ధతులు మనకు ఎంత అల్పంగా తెలుస్తాయో, దాని స్వభావాన్నికూడా అంత స్వల్పంగానే మనం తెలిసికోగలం. ప్రభువైన యేసే అద్భుతములన్నిటికంటెను ఘనమైన అద్భుతమైయున్నారు – యుగములలో నైతిక అద్భుతమైయున్నారు. ఆయనకు పకృతి సిద్ధమైనది మనకు మానవాతీతమైనదిగా ఉంటుంది. దేవుడు సృష్టికి తాళపు చెవిగా ఉన్నలాగుననే, యేసే తన కార్యాలకు తాళపు చెవిగా ఉన్నాడు.

**3. గలిలయ పరిచర్య ముగింపు.** – తన తల్లి, తన శిష్యులయొక్క సహవాసంలో, ప్రభువు కపెర్నహోమును సందర్శించారు. తరువాత దానినే ఆయన తన గలిలయ పరిచర్యకు కేంద్రంగా నిలుపుకున్నారు. ఆయన అక్కడనుండి జాతీయ ప్రధాన నగరమైయున్న యెరూషలేమునకు వెళ్లారు. తొలి గలిలయ పరిచర్యను ఆయన యిలా ముగించారు. రికార్డులో యిది ఎంత అల్పమైనదైయున్నా, యోహాను పరిచర్యనుండి వ్యత్యాసంగా ఉన్నట్టు రెండు విషయాలను యిది చూపుతుంది: (1) ప్రభువు అద్భుత కార్యాలను జరిపిస్తారు; (2) ఆయన సామాన్య ప్రజలయొక్క సాధారణ జీవితంతో కలిసిపోయారు. యోహాను మునిలాటివాడు, మానవ నివాసాలకు దూరంగా ఉండి, అరణ్యంలో ప్రకటించాడు. తాను విమోచించడానికి వచ్చిన మానవాళిలోని అన్ని తరగతుల వారితో ఫ్రీగా కలిసిపోయి ఆయన ధనవంతుల ఆతిథ్యం పొందారు, పేదవారి యిండ్లలో ప్రవేశించారు, సమాజ మందిరాల్లోను ప్రయివేటు యిండ్లలోను, ఒంటరి అరణ్యంలోను, గ్రామానికి సమీపంగా ఉన్న సముద్ర తీరంలోను, మార్కెట్ టౌన్సులోను, గర్వకారణమైన రాజధాని నగరంలోను బోధిస్తునే ఉన్నారు.

## II. ఆరంభ యూదయ పరిచర్య.

**1. పరిచయం.** – గలిలయలో వ్యక్తిగతమైనదిగా కనబడు ప్రభువుయొక్క పరిచర్య తన శిష్యుల విశ్వాసాన్ని స్థిరపరచేదై ఉంది (యోహాను 2:11). ఆయన యిప్పుడు జాతీయ రాజధాని నగరంలో ఎక్కువ బహిరంగంగా ప్రవేశిస్తున్నారు. ఈ విధంగా యూదయ మరియు యెరూషలేము మరియు జాతీయ నాయకులే తన్ను మెస్సీయాగా స్వీకరించే తొలి అవకాశం యివ్వబడ్డారు. ఆయన వారిచే నిరాకరింపబడేవరకు గలిలయలో సువార్త ప్రకటించే పనికి దిగియుండలేదు.

**2. దేవాలయమును శుద్ధీకరించుట. –** ఆత్మ సంబంధమైన ఆరాధనకొరకైన ఆసక్తి, జీవితం యొక్క పవిత్రత వృద్ధ ప్రవక్తల లక్షణములైయున్నాయి. అదే ఆకాంక్షతో యువకుడైన ప్రవక్త తన పనిని యెరూషలేములో ఆరంభించాడు. బలియర్పణకై తేబడిన జంతువులలో దేవాలయపు ఆవరణం పశువుల శాలగా మారిపోయింది. బ్రోకర్లు, కొనేవారితో బేరమాడడంతో, దేవాలయపు వీధులు నిండిపోయాయి. అంతరంగ నైతిక దృఢ విశ్వాసం యొక్క లేక నేర నిర్ణయంయొక్క అధికారంతో ఆ ఎడ్లను దేవాలయపు వ్యాపారులను ప్రభువైన యేసు పారద్రోలారు.[1] నీచమైన నాయకుల వద్దనుండి ఆయన ధైర్యమైన కార్యం జాలిగల ఏ పులకరింపును మేల్కొల్పలేదు. పైగా అది వారి విరోధాన్ని రేకేత్తించింది, ఆయన యూదయలోని మారుమూల గ్రామాలకు వెళ్లాడు.

**3. నీకొదేముతో సంభాషణ. –** తాను మెస్సీయాయైయున్నట్టు రుజువుకొరకు ప్రభువు పట్టణమందున్నప్పుడు కొన్ని అద్భుతాలను చేసారు (యోహాను 2:23; 3:2; 4:45). కడకు, యూదుల అధికారులలో ఒకడును పరిసయ్యుడునైన నీకొదేము తన యింటివారితో కలిసి ఆయనపై వైరాన్ని పెంచుకోలేదు. యువకుడైన బోధకునితో అతనికి కలిగిన రాత్రి యింటర్వ్యూలో ప్రభువైన యేసు నోటనుండి[2] తన రాజ్యము యొక్క ఆత్మ సంబంధమైన స్వభావాన్ని గూర్చి మహా ఘనమైన చర్చ వినిపించబడిన దానికి మనమెంతో రుణపడి యున్నాం.

**4. గ్రామీణ పరిచర్య: యోహాను యొక్క చివరి సాక్ష్యం. –** పట్టణమునుండి వెళ్లగొట్టబడినవాడై, ప్రభువు పల్లెటూరికి మళ్లారు (యోహాను 3:22). ఇక్కడ సంభవాలేవీ భద్రపరచబడినట్టు లేవు. అయితే యోహాను 4:35నుండి – ఆయన యూదయలో ఎనిమిది మాసాలు నిలిచిపోయినట్టున్నారు. యోహాను శిష్యులకు కలిగిన అసూయనుబట్టి, ప్రభువు వారిది ఫలభరితమైన, వృద్ధికలిగే పరిచర్యయని మాత్రం తెలుస్తోంది (యోహాను 3:26). సైన్యాధిపతులకు ఎంత ఉక్రోషమున్నా సంఖ్యలేని యుద్ధాలు ఓడిపోవడమే ఔతుంది. యోహాను వేరొక మోల్డ్‌లో పోయబడ్డాడు; అతని శిష్యుల సహజమైన అసూయ ప్రత్యేకమైన సందర్భాన్ని కలిగించింది. ఎవరి యెదుట తాను తగ్గిపోవాలో ఆయనకు (మెస్సీయాకు) గంభీరమైన అభినందనను వారి యెదుట అతడు చెల్లిస్తాడు.

**5. ఆరంభ యూదయ పరచర్య ముగించబడింది. –** యోహాను పరిసయ్యులచే నిరాకరింపబడ్డాడు (లూకా 7:30). ఆత్మ సంబంధమైన అత్యధికపు విజయాన్ని బట్టి వారు ప్రభువైన యేసుకు ఎక్కువైన వ్యతిరేకులుగా మారిపోయారు. పరిసయ్యుల ఈ విరోధ భావం, యోహాను శిష్యుల అసూయ కావచ్చు, అన్నిటికిమించి, యోహాను చెరలో వేయబడడం అనేది ప్రభువు వారి పరిచర్య యూదయనుండి గలిలయకు మార్చుకొనడం జరిగింది (యోహాను 4:1–3; మత్తయి 4:1–12లను పోల్చి చూడు).

**6. సమరయ స్త్రీ. –** తన తృణీకరింపబడిన జనముతో సమరయ అనేది యూదయ గలిలయకు మధ్య ఉంటుంది. యొర్దానుకు తూర్పు దిశగా వెళ్లుతూ యూదులు దానిలో గుండ వెళ్లకుండ సహజంగా తప్పిస్తారు. – అయితే యూదయకు ఉత్తరంగా ప్రభువు చాలా దూరం వచ్చారు; పైగా ఆయన గుండెలో జాతీయ వైషమ్యాలకు తావులేదు. సమరయ స్త్రీతో జరిగిన సంభాషణను (అపొస్తలుడైన) యోహాను భద్రం చేశాడు. ఆయన

జీవితం, మాటలు, కార్యముల  వెలుగు యోహాను, అంద్రెయ, పేతురులను, జన సమూహాలను సహా ఒప్పించాయి; కాని పరాయి జాతిలోని పేరులేని స్త్రీ ఆయన మెస్సీయాయై ఉన్నాడని స్పష్టంగా ఒప్పుకున్న విషయం ఆరంభంలోనే ఉండడం రమ్యంగా ప్రాముఖ్యమైనదై ఉంది.

సూచనలు

[1]ప్రభువైన యేసు యొక్క తొలి పరిచర్యలోని పస్కాపండుగ సమయంలో దేవాలయాన్ని శుద్ధీకరించడం అనే దాన్ని చివరి పస్కా సమయంలో జరిగిన దానితో తారుమారు చేయకూడదు (మత్తయి 21:12తో పోల్చి చూడు). [2]యూదులకు భయపడి నీకోదేము రాత్రి పూట వచ్చాడని సామాన్యంగా చెప్పుతారు. అది సాధ్యమై ఉండవచ్చునేగాని తప్పక సంభవించినట్టిది కాదు. అతనిని గూర్చి ఎరిగినది కొంత అనుకూలమైనది (యోహాను 8:5; 7:50; 19:39). క్రీస్తుతో సంప్రదించడానికి ఏ అంతరాయం కలుగకుండునట్లు బహుశ అతడు రాత్రియందు వచ్చియుండవచ్చు.